
ప్రజాశక్తి
సోమవారం 15 జనవరి 2024
5
పార్వతీపురం మన్యం



నేడు కేంద్రమంత్రి రాక

ప్రజాశక్తి - సీతంపేట

కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ మంగళవారం స్థానిక ఐటిడిఎకు విచ్చేయనున్నారని పిఒ కల్పనాకుమారి తెలిపారు. పిఎం జన్ మాన్‌లో భాగంగా పివిటిజిలతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం నేరుగా మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమం వర్చువల్ కాన్ఫరెన్స్ విధానంలో జరుగుతుంది. అన్ని ఐటిడిఎల పరిధిలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ స్థానిక ఐటిడిఎ నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. జిల్లాలో గల సీతంపేట, పార్వతీపురం ఐటిడిఎ పరిధులలో గల పివిటిజిలు ఇందులో పాల్గొని ప్రధాన మంత్రితో నేరుగా మాట్లాడనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం జరుగుతుంది.

సంక్రాంతి వచ్చిందే తుమ్మెద

పల్లెల్లో సందడే సందడి
సొంతూళ్లకు చేరుకున్న వలస పక్షులు



పండగ అంటేనే సరదాలు.. సందళ్లు... అందులోనూ సంక్రాంతి అంటే తెలుగు వారింట చెప్పలేనంత అనుభూతి. స్నేహితులు, రక్త సంబంధీకుల అనురాగం. ఆప్యాయత పంచుకునే పర్వదినాలు. పండగకు కొద్దిరోజుల ముందు నుంచే పిండివంటకాలు ఘుమఘుమ లాడేవి. నూతన వస్త్రాలు, కిరాణా సామగ్రి తదితర సరుకుల క్రయ విక్రయాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కళకళలాడేది. ఇదంతా ఒకప్పటి మాట. మారిన ప్రభుత్వ విధానాల వల్ల నేడా పరిస్థితులు పెద్దగా కనిపించడం లేదు. పేద, మధ్య తరగతి ప్రజానీకమే కాదు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం సమస్యలతో సతమతమౌతూ పండగ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఏటా సర్కారు జిల్లా కేంద్రంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించేది. ఈసారి అది కూడా కానరాకపోవడంతో మునుపటితో పోలిస్తే సంక్రాంతి సందడి ఒకింత తగ్గిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాశక్తి - కురుపాం

పల్లెల్లో సంక్రాంతి సందడి మొదలైంది. సంక్రాంతికి నెలరోజుల ముందే.... అంటే నెలగంటు పెట్టినప్పటి నుంచీ రోజూ క్రమం తప్పకుండా ఇళ్లు అలుక్కోవడం (శుభ్రం చేసుకోవడం), సున్నాలు వేసి ప్రత్యేకంగా ముస్తాబు చేయడం వంటి పనులు ప్రారంభిస్తారు. మూడు రోజుల సంక్రాంతి సంబరం భాగంగా ఆదివారం భోగి వేడుకలతో ప్రారంభమైంది. సోమవారం సంక్రాంతి, మంగళవారం కనుమ పండుగ నిర్వహించుకోనున్నారు. పండుగను సొంత ఊళ్లలో జరుపుకోవడానికి జనం పట్టణాలు వదిలి, కుటుంబాలతో పల్లెలకు చేరుకున్నారు. రెండు రోజులుగా పట్టణాల నుంచి కుటుంబ సభ్యుల రాకతో ప్రతి ఇల్లు సందడిగా మారింది. పిండివంటల ఘుమఘుమలు, ఇంటి ముందు అందమైన రంగవల్లులు, గొబ్బిమ్మలు.. బసవ్వన్నలతో పల్లెలు, పట్టణాలు ప్రత్యేకశోభను సంతరించుకుంటున్నాయి. ఉత్తరాయన పుణ్య, కాలంలో మార్గశిర పుష్యమాసాల్లో సంక్రాంతి వస్తుంది. సూర్యుడు ఒక్కో మాసంలో ఒక్కో రాశిలోకి మారుతూ 'మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. అలా సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా మకర సంక్రాంతిగా చెప్పుకుంటారు. సంక్రాంతి ఎన్నెన్నో సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆధునిక పోకడలతో పండుగల్లో కొంత కళ తగ్గిపోతున్నా రంగవల్లులు తీర్చిదిద్దడంలో మహిళలు మాత్రం పోటీ పడుతూనే ఉన్నారు. చిన్నారులు పతంగులతో సందడి చేస్తున్నారు. సంక్రాంతిలో భాగంగా ఇళ్ల ముందు వేసే ముగ్గుల్లో గొబ్బెమ్మలు ముఖ్యమైనవి. ఆవుపేడతో ముద్దలు చేసి ముగ్గుల మధ్యన పెట్టి పసుపు, కుంకుమ అద్ద పిండితో ముగ్గులు వేసి ఏర్పాటు చేస్తారు. ఈ గొబ్బెమ్మను గౌరిదేవిగా భావిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో ఆటపాటలతో సంబరాలు జరుపుకుంటారు. పసువు, కుంకుమ పెసరపప్పు, శెనగలు, మరమరాలు (పెలాం), అటుకులు మొదలైన వాటితో పూజలు చేసి పంచుకుంటారు. భోగితో సంక్రాంతిని స్వాగతిస్తారు. ప్రతి ఇంటి ముందు భోగిమంటలు వేస్తారు. పల్లెల్లో భోగి మంటల సంప్రదాయం ఇంకా ఉన్నా పట్టణాల్లో మాత్రం కనుమరుగైపోయింది. భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆ మంటలతో కాగిన నీళ్లతో స్నానం చేస్తారు. ఈ స్నానాలతో దుష్టశక్తులు తొలగిపోయి సంతోషంగా ఉంటారని భావిస్తారు.

భోగి పండ్లతో చిన్నారులకు ఆశీర్వాదం

భోగిపండ్లు అంటే రేగు పండ్లు సూర్యుడి రూపం. రంగు పేరు కలిగిన రేగుపండ్లతో నాణేలు కలిపి పిల్లలపై పోసి ఆశీర్వదిస్తాడు. పిల్లలు కూడా ఎంతో సంబరంగా వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం వేళ మహిళలు బొమ్మలకొలువు నిర్వహిస్తారు.

నోరూరించే ఘుమఘుమలు

సంక్రాంతి అంటేనే ముందుగా అందరికీ గుర్తొచేది పిండివంటలు, నోరూరించే ఘుమఘుమలు స్వాగతం పలుకుతాయి. ప్రతి ఇంటా పలురకాల పిండి వంటలను తయారు చేస్తారు. చిన్నా పెద్ద ఎంతో ఇష్టంగా తింటారు. కనుమ రోజున నాటుకోళ్లు, గారెలు ప్రధాన పంటలుగా చేస్తారు.

రద్దీగా బస్టాండ్, రైల్వే స్టేషన్లు

పార్వతీపురం టౌన్ : జిల్లా కేంద్రంలో ఆదివారం పట్టణ రైల్వే స్టేషన్‌కు వచ్చిన నాగవల్లి ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న అన్ని బోగీలు ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఉపాధి, ఉద్యోగాల కోసం కుటుంబాలను, తల్లిదండ్రులను, రక్తసంబంధీకులను స్నేహితులను, సొంత ఊళ్లను వదిలి విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, వంటి మహానగరాలకు వెళ్లిన వారు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని దూరప్రాంతాల నుంచి సొంత ఊళ్లకు చేరుకునేందుకు భోగి రోజున చేరుకున్నారు. దీంతో పట్టణ రైల్వేస్టేషన్‌లో అగిన నాగావళి ఎక్స్ ప్రెస్ నుండి అధిక సంఖ్యలో ప్రయాణికుల రైల్వే స్టేషన్లో దిగిన తమ స్వగ్రామాలకు చేరుకునేందుకు బస్సులను, ఆటోలను ఆశ్రయించారు.



నాగావళి ఎక్స్‌ప్రెస్ నుంచి సొంతూళ్లకు వస్తున్న జనం





పార్వతీపురంలో భోగి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు; కురుపాంలో భోగి మంట వేస్తున్న స్థానికులు

ఘనంగా భోగి వేడుకలు

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

సంక్రాంతి పండగ నేపథ్యంలో తొలిరోజు ఆదివారం భోగి పండగను జిల్లాలో ప్రజలు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ప్రతి వీధిలో భోగి మంటలు వేసి సంక్రాంతి విశిష్టతను పిల్లలకు వివరించారు. మహిళలు రంగురంగు ముగ్గులతో తమ ముంగిళ్లను తీర్చిదిద్దగా, వేకువ జామున యువత సేకరించిన కర్రలతో పోటీలు పడి మరి భోగి మంటలను వేశారు. గ్రామాలను విడిచిపెట్టి ఉద్యోగ వ్యాపార పనుల నిమిత్తం దూరంగా వెళ్లినవారు శనివారం నాడు రాత్రికి తమ తమ గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలన్నీ రద్దీగా మారాయి. రైళ్లు బస్సులతో పాటు స్థానికంగా ఆటోల్లో కిక్కిరిసి జనాలు తమ తమ వాళ్లకు చేరుకోవడంతో సందడిగా మారింది. ముందుగా తయారు చేసుకున్న భోగి పిడకలను చిన్నారులతో వేయించి ఆనందపడగా, అందరూ తమ తమ చిన్నారుల తలపై భోగి పళ్ళను వేసి వేడుకలు నిర్వహించారు. పలు గ్రామాల నుంచి ఆడపడుచులు తమ కన్నవారింటికి, అత్తారింటికి చేరుకోవడంతో సోమ, మంగళవారాలు సంక్రాంతి పండగ మరింత వేడుక పంచనుంది.

ఎమ్మెల్యే ఆధ్వర్యాన...

పార్వతీపురం టౌన్ : నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండేలా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఉండాలని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. భోగి పండుగ సందర్భంగా ఆదివారం పార్వతీపురంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందర గల రహదారిపై భోగిమంటను వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భోగి పండుగ శుభ సందర్భంగా కష్టాలు భోగి మంటల్లో దహింప చేసి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా జీవించాలంటూ ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, కొండపల్లి రుక్మిణి, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, ఎఎంసి వైస్ చైర్మన్ వానపల్లి శంకర్రావు, పలువురు కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, ఎఎంసి డైరెక్టర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

సీతానగరం : పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు కోరారు. ఈ మేరకు ఆయన భోగి పండుగ సంబరాలను తన స్వగ్రామం బూర్జలో కుటుంబ సభ్యులతో జరుపుకున్నారు. సంప్రదాయ వస్త్ర ధారణలో ఆయన భోగి మంట వద్ద అందరితో సరదాగా కలిసి పండగ ఉత్సాహాన్ని నింపారు. పూర్వ కాలం నుండి సంప్రదాయనుగుణంగా వస్తున్న మన పండుగలకు ఎంతో విశిష్టత ఉందని, ఎన్నో ఆరోగ్య సూత్రాలు కూడా ఇమిడి ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవన విధానంలో వీటి ప్రత్యేకతలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే తరాలకు సాంప్రదాయ పండుగ విధానాలను అవలంబిస్తూ తెలియజేయాల్సిన అవసరం మనందరికీ ఉందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ఆరోగ్యకరమైన పండగ వాతావరణాన్ని కలుగజేయాలని ఆయన కోరారు.



సీతానగరం : భోగిమంటను వెలిగిస్తున్న డిఎంఒ జగన్మోహనరావు

ఎపి వెలగాలి పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

భోగి సంకల్పం ద్వారా "కీడు తొలగాలి - ఎపి వెలగాలి" అని కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి కోరారు. ఈ మేరకు తాడికొండలో భోగి మంటలు సంబరాల్లో పాల్గొని ఎపికి పట్టిన కీడు తొలగాలని కోరుకుంటూ రాష్ట్ర సమస్యల ఫోటోలను, పత్రాలను, ప్లకార్డులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు జగదీశ్వరి

మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - పాలకొండ

ధాన్యం రైతులపై మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని, కావున ప్రభుత్వం వీరిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు, పాలకొండ మండలం కన్వీనర్ డి.రమణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 80 కేజీల బస్తాకు అధికంగా నాలుగు కేజీలు ధాన్యం తీసుకుంటున్నారని, రైస్ మిల్లు యాజమాన్యాల అందరూ సిండికేట్‌గా తయారై రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. రైతులు అదనపు కేజీలపై ప్రశ్నిస్తే మీ దిక్కున్నచోట చెప్పుకోండి అనే పద్ధతుల్లో యాజమాన్యాలు ఉన్నారని, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే వీటికి కారణమని అన్నారు. ఆర్‌బికె కేంద్రాల ద్వారా ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున అధికార యంత్రాంగం రైతులకు మద్దతు ధర ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. రవాణా ఛార్జీలు, కళాసీ కూలీలు రైతులకు రావడంలేదని తెలిపారు. కావున అధికారులు ధాన్యం కొనుగోలుపై దృష్టి సారించి మిల్లర్ల దోపిడీ అరికట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

బ్యాడ్మింటన్ విజేతలకు నగదు బహుమతి

ప్రజాశక్తి గుమ్మలక్ష్మీపురం

జియ్యమ్మవలస మండలం దాసరిపేటలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర జిల్లాల మెన్స్ డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గెలుపొం దిన జట్టుకు మొదటి బహుమతి తనవంతుగా రూ.10 వేలును స్థానిక ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి, వైసిపి జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు బహూకరించారు. ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే దంపతులకు దాసరిపేట యూత్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న యువజన సంఘం నాయకులు



పార్వతీపురం : గంగాపురం వద్ద జిఒ ప్రతులను దహనం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఎస్మాను రద్దుచేయాలని కోరుతూ

జిఒ2 ప్రతులు దహనం

34వ రోజుకు చేరిన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె



సాలూరులో పిండివంటలు తయారు చేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

భోగి పండుగ సందర్భంగా ఎస్మా జీవోలు రద్దుచేయాలని, అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, ప్రభుత్వ మొండివైఖరి నశించాలని అంగన్ వాడీలు, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె శిబిరం వద్ద రంగవల్లిలు వేసి, భోగిమంటలు వేశారు. భోగిమంటల్లో ఎస్మాచట్టం జిఒ నెంబరు 2 కాపీలు వేశారు. సమ్మె శిబిరం వద్ద సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఉపాధ్యక్షులు వాకాడ ఇందిర, అంగనవాడీ ప్రాజెక్టు లీడర్ సాలూరు గౌరీమణి, సెక్టార్ లీడర్లు ఎం.గౌరి, కె.రాజేశ్వరి, బి.శాంతి ఆధ్వర్యంలో అంగన్వాడీలకు జీతాలు పెంచాలని ప్రభుత్వ మొండివైఖరి నశించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పడాల రాజశేఖర్, పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, వరలక్ష్మి, గిరిజ, అంగన్‌వాడీల నాయకులు పాల్గొన్నారు.

పిండి వంటలతో అంగన్వాడీల నిరసన

సాలూరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు చేపట్టిన సమ్మె 34రోజుకు చేరింది. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన నాయకులు ఎ.నారాయణమ్మ నాయకత్వంలో నిరసన శిబిరం వద్ద పిండి వంటలతో నిరసన వ్యక్తం చేశారు. ఎస్మా, షోకాజ్ నోటీసుల ప్రతులను భోగి మంటల్లో వేశారు. ఈ సందర్భంగా నాయకులు నారాయణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం చర్చలు పేరు తో కాలయాపన చేస్తోందన్నారు. సమ్మె విచ్ఛిన్నానికి తెరవెనుక ప్రయత్నాలు సాగిస్తూ బెదిరింపులకు దిగుతోందని చెప్పారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.26వేలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శాంతికుమారి, రాధ, సుభద్ర, సుజాత, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : మండల కేంద్రంలోని సమ్మె శిబిరం వద్ద భోగి మంటలు వేసి ఎస్మా చట్టం కాపీలను దగ్ధం చేసి భోగి పండుగను అంగన్‌వాడీలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటం చారిత్రిక ఘట్టానికి నాంది పలికిందని కొనియాడారు. పట్టు సడలని అంగన్వాడీల పోరాటం పాలకుల మొండి వైఖరికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు గౌరమ్మ, ఎం.సావిత్రి, అరుణకుమారి, లక్ష్మి, కాత్యాయని, హైమావతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యాన....

పార్వతీపురంరూరల్ : మండలంలోని లక్ష్మణదొర వలసలో అంగన్వాడీలతో ప్రజా సంఘాల నాయకులు కలిసి ఎస్మా జీవో ప్రతులను ఆదివారం దగ్ధం చేశారు. అలాగే గంగాపురం, కవిటిభద్రలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని జగనన్నకి చెబుదామనే కోటి సంతకాల్లో భాగంగా సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.రాము, మండల అధ్యక్షులు జి.సింహాచలం, బి.అప్పలస్వామి, కె.అప్పారావు, మర్రి బానమ్మ, నారాయణమ్మ, బి.నీలవేణి తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎస్మా ప్రయోగించి అంగన్‌వాడీల ఆందోళనపై కవ్వింపు చర్యలకు పూనుకోవడం సరైనది కాదన్నారు. ఈ జీవోను అడ్డంపెట్టుకొని ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీలను దుర్భాషలాడుతూ తీవ్రమైన దౌర్జన్యానికి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు వాపోతున్నారు. అలాగే అడ్డాపుశీలలో అంగన్వాడి పోరాటానికి మద్దతుగా రైతు, సిఐటియు, ప్రజా సంఘాల ఎస్మా జీవో, రైతు ప్రజా వ్యతిరేక ఆంధ్ర ప్రదేశ్ భూ హక్కులు టైటిల్ చట్టాన్ని రద్దు చేయాలని భోగిమంటల్లో దగ్ధం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.దాసు, నాయకులు వైకుంఠ శంకరరావు, సిఐటియు, కళాసీ సంఘం నాయకులు అక్కిన శంకరరావు, ఎ.వెంకట నాయుడు, శేఖర్, యువజన నాయకులు ఎర్రకోట విస్సు, యు.వెంకట్రావు, అంగన్వాడీలు సుజాత, గౌరమ్మ పాల్గొన్నారు.

సీతానగరం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోగా అనేక రకాలుగా నిర్బంధాలకు, ఒత్తిళ్లకు గురిచేస్తూ అమానుషంగా తీసుకొచ్చిన ఎస్మా జిఒను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపడుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె, దీక్షా శిబిరం వద్ద భోగి మంటల సంబరాలు నిర్వహించి, మంటల్లో ఎస్మా జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడి ఎస్మా జిఒను రద్దు చేయాలని, సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మరిచర్ల సునీత, ఝాన్సీ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : అంగన్వాడీల సమ్మె రోజురోజుకు ఉధృతమవుతుంది. ఇందులో భాగంగానే భోగి పండగ రోజున గుమ్మలక్ష్మీపురంలో భోగి మంటలు వెలిగిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మె విరంప చేయాలని ఇచ్చిన జిఒ కాపీలను మంటల్లో కాల్చివేశారు. ఎల్విన్‌పేట నుంచి గుమ్మలక్ష్మీపురం, అక్కడి నుండి మళ్లీ ఎల్విన్‌పేట వరకు ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల పోరాట ప్రతిభను చాటి చెప్పేలా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సత్యవతి, కస్తూరి, ఆదివాసీ గిరిజన సంఘం కోశాధికారి మండంగి రమణ, సిఐటియు మండల కార్యదర్శి కె.గౌరీశ్వరరావు తదితరులు ఉన్నారు.

సీతంపేట : స్థానిక ఐటిడిఎ వద్ద అంగన్‌వాడీలు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆదివారం భోగిమంటల్లో ఎస్మా చటం జీవో 2కాపీలు దగ్ధం చేశారు. అనంతరం అంగన్‌వాడీలు కార్మిక సంఘం అజేయమని దీనికి ప్రభుత్వం దిగి రావాలని, తమ డిమాండ్లు పరిష్కారం వైపు ఆలోచన చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఎం.కాంతారావు, ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి,ఎ.దర్శమి,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకొండ : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.హేమప్రభ, కోశాధికారి బి.అమరవేణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు ఆధ్వర్యాన సమ్మె శిబిరం వద్ద భోగి మంటల సంబరాలు నిర్వహించి, మంటల్లో ఎస్మా జీవో పత్రాలు దగ్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించక పోగా అనేక రకాల నిర్బంధాలకు, ఒత్తిళ్లకు గురిచేస్తూ అమానుషంగా తీసుకువచ్చిన ఎస్మా జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ఎస్మా జీవోలను రద్దు చేయాలని, సమ్మె డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పాలకొండ ప్రాజెక్ట్ కమిటీ నాయకులు జి.జెస్సీబాయి, జి.శారద, సీత, కుమారి, సంతోషి, ఇందిరా, భారతి, జగదీశ్వరి తదితరులు నాయకత్వం వహించారు.

కురుపాం : అంగన్వాడీలు తమ హక్కుల కోసం చేపట్టిన సమ్మెను ఆదివారంతో 34 రోజులైనప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో మండల కేంద్రంలో సమ్మె శిబిరం ఎదురుగా భోగి మంటలు వేసి అందులో ఎస్మా పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల జిల్లా అధ్యక్షులు పి.సరళకుమారి, ప్రాజెక్టు కార్యదర్శి జె.సరోజ, సెక్టార్ నాయకులు ఎం.మీనాక్షి, డివి రత్నం, బి.జయలక్ష్మి, ఎస్.సులోచన, డి.జ్యోతిలక్ష్మి, ఎన్.సుమతి తదితరులు పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురంలో జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు



సీతానగరంలో జిఒ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు

సమ్మె ప్రభావం... పోషకాహారం దూరం

లబ్ధిదారులకు అవస్థలు

ప్రజాశక్తి - కురుపాం

సమ్మె ప్రభావంతో అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఈ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు నమోదై ఉన్నారు. వారిలో కొంత మందికి గత నెల సచివాలయ సిబ్బంది టిహెచ్ఎం అక్కడక్కడ చాలీచాలని కిట్లు పంపిణీ చేశారు. ఈసారి ఇస్తారో, ఇవ్వరో కూడా తెలియదు. కనీసం ఎవరూ సమాచారం ఇవ్వడం లేదు. ఒక్కో కేంద్రంలో 20 నుంచి 26 మంది వరకు చిన్నారులు ఉన్నా వారెవరూ ఇప్పుడు కేంద్రాలకు రావడం లేదు. కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 316 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల పరిధిలో మూడేళ్లలోపు 3967 మంది చిన్నారులు, మూడు నుంచి ఆరేళ్ల మధ్య 2686 మంది చిన్నారులు, గర్భిణీలు 662 మంది, బాలింతలు 543 మంది ఉన్నారు.

అందించాల్సినవి

చిన్నారులకు 25 గుడ్లు, బాలామృతం 2.5 కేజీలు, పాలు 25 లీటర్లు, గర్భిణులకు, బాలింతలకు బియ్యం 3 కేజీలు, వంటనూనె అరకేజీ, గుడ్లు 25, పప్పు కేజీ, రాగిపిండి 4 కేజీలు, అటుకులు కేజీ, ఖర్జూరం అర కేజీ, బెల్లం, చిక్కీల అచ్చులు, పాలు 5 లీటర్లు చొప్పున ఇవ్వాలి.

32 రోజులుగా సమ్మె చేస్తున్నాం

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు నేటికి 32 రోజులుగా సమ్మె బాట పట్టడంతో లబ్దిదారులు పోషకాహారం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఆటపాటలతో పిల్లలు చదువు చెప్పేవారే దూరమయ్యారు. కేంద్రాల నిర్వహణ బాధ్యతలను సచివాలయ సిబ్బందికి అప్పగించిన వారు విధులు నిర్వర్తించలేకపోతున్నారు. ఈనెల ఇంత వరకు కేంద్రాలకు పోషకాహారం కిట్లు కూడా రాలేదు. ఫలితంగా లబ్దిదారులు కేంద్రాలకు రావట్లేదు. జిల్లాలో గత నెల 12నుంచి అంగన్వాడీలు సమ్మె ప్రారంభించారు. తొలి విడతగా గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన ఇంటికే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత నుంచి పోషకాహారం పంపిణీ సక్రమంగా జరగట్లేదు. అధికారులు, సచివాలయ సిబ్బందితో టిహెచ్ఆర్ పంపిణీ చేశామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రెండో విడత అరకొరగానే అందజేశారు. 32 రోజుల నుంచి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందడం లేదు. పిల్లలు ఆటపాటలకు, చదువుకు సైతం దూరమవుతున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందుతోందని చెబుతున్నా కేంద్రాలకు వచ్చేవారు కనిపించడం లేదు. ఇటీవల అంగన్వాడీ సిబ్బంది విధుల్లో చేరాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రకటన విడుదల చేశారు. ఎస్మా ప్రయోగించారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. కానీ చర్చలు విఫలం అవుతుండడంతో అంగన్వాడీలు కేంద్రాలు తెరవకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గతంలో ప్రభుత్వమే ఇచ్చిన హామీలు అమలు చేసి సమ్మెను విరమింపజేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



మూతబడ్డ అంగన్‌వాడీ కేంద్రం

పంపిణీ కాగితాలకే పరిమితం

మేం సమ్మెలో ఉన్నందున కేంద్రాలు మూసి వేశాం. లబ్దిదారులకు పోషకాహారం అందించాలని అధికారులు సచివాలయ సిబ్బందితో బలవంతంగా తాళాలు పగులకొట్టించి కేంద్రాలను తెరిపించారు. ఇంటికే రేషన్ పంపిణీ చేశామని గొప్పలు చెబుతున్నారు. కానీ జరగలేదు. ఆ పంపిణీ కాగితాలకే పరిమితమైంది. ఎక్కడా పూర్తిస్థాయిలో జరగలేదు. ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చే వరకూ పోరాటం కొనసాగిస్తాం.



పి. సరళ కుమారి
అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు


కోడి రామ్మూర్తికి నివాళ్లు అర్పిస్తున్న టిడిపి నాయకులు

కోడి రామ్మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి - వీరఘట్టం

మండల కేంద్రంలో గల తెలగవీధిలో ఆదివారం కలియుగ భీముడు, ప్రపంచ మల్ల యోధుడు కోడి రామ్మూర్తినాయుడు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు బల్ల హరిబాబు కోడి రామ్మూర్తి నాయుడు విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దవులూరు సత్యారావు, కోడి తాతబాబు, నడికట్ల వెంకటరమణ, పి.రాము, పి.పురుష, నల్లబిల్లి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.


జిఒ ప్రతులను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరంజీవులు

భోగి మంటల్లో జిఒ కాపీలు దహనం

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో విడుదల చేసిన ప్రజా వ్యతిరేక జీవోలను ఆదివారం మండలం లోని పలు గ్రామాల్లో టిడిపి నాయకులు భోగిమంటల్లో జీవో కాపీలను దగ్ధం చేశారు. నర్సిపురంలో పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బోనెల విజయచంద్ర, మాజీ వైస్ ఎంపిపి గొట్టాపు గౌరి ఆధ్వర్యంలో జీవో కాపీలను మంటల్లో వేశారు. అలాగే కృష్ణపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఎఎంసి మాజీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస్‌రావు, స్థానిక పార్టీ నాయకులు జీవో ప్రతులను ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ దగ్ధం చేశారు. వెంకంపేటలో తెలుగు యువత నాయకుడు జాగాన రవికుమార్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


తాలాడలో ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు భూదేవి

గిరిజన గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - సీతంపేట

ఏజెన్సీలో తాలాడ పంచాయతీలో తెలుగుదేశం నాయకులు పడాల భూదేవి చీడిమానుగూడ, వెంకటిగూడలో భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. మహాశక్తి పథకాల గురించి ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం చేశారు. తాలాడ పంచాయతీలో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సవర కుంపి, సవర చిన్నారావు, సవర మల్లేష్, సవర సిమ్మయ్య, సవర బాలరాజు, తాలాడ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సీతానగరంలో ఒకే చోట కలిసిన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1985-86 పదో తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయక కలయిక ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులైన గంగునాయుడు, అర్జున్‌నాయుడు, తిరుపతినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు విద్యపట్ల ఎంతో ఉన్నత దృష్టితో ఉండేవారని, అప్పటి విద్యార్థులు విద్యతో పాటు ఆటలు ఆడేవారని, దీంతో శారీరిక శ్రమనే ఉండేది అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు పారినాయుడు, సూర్యనారాయణతో పాటు మరికొంతమంది ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మక్కువ....

మక్కువ : సంక్రాంతి పండగ వేళ 15 ఏళ్ల క్రితం ఒకే బడిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల 1989 విద్యా సంవత్సరం సంబంధించిన విద్యార్థులంతా కలసి అపూర్వ కలయిక సన్నాహక సమావేశం గురించి చర్చించారు. ఏప్రిల్ 7న సుమారు 127మంది కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. సిపిఎం నాయకులు కె.గంగునాయుడు, బి.మురళి ఎల్.తారకరామారావు, గోవిందరావు, సత్యనారాయణ తదితరులు సమన్వయ సమావేశానికి బాధ్యతలు తీసుకోవాలని నిర్ణయించారు

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - వీరఘట్టం

మండలంలోని కత్తుల కవిటిలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన బద్రి విసాల్ పన్నా లాల్ అగర్వాల్ సేవాదళం వారి సహయ సహకారంతో జడ్పిటిసి జంపు కన్నతల్లి - ఉమామహేశ్వర రావు 500 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే గ్రామ సేవా సొసైటీ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సుదర్శన్ రావు, ఎంపిటిసి కె.మనోజ్ , సొసైటీ అధ్యక్షులు వంజరాపు శ్రీధర్, డి.ఉదయ్ కుమార్, ఆర్ సునీల్ కుమార్, ఎం శ్రీనివాసరావు, ఆర్ రిషికేశ్రావు , సేవ సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

జిఒ ప్రతులు దహనం

ప్రజాశక్తి - సీతానగరం

రైతులకు నష్టదాయికమైన భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్ష్మునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జిఒ కాపీలను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. అనంతరం లక్ష్మునాయుడు మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్య సంస్థ సలహా మేరకు నీతి ఆయోగ్ 2019లో ప్రతిపాదించిన ఈ చట్టం దేశంలో ఆమోదించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఇది గొప్ప గర్వం కాదు గొప్ప లొంగుబాటని ఎద్దేవా చేశారు. 2008లో పార్లమెంట్ ఆమోదించిన సమగ్ర భూ సర్వే చట్టంలోని రాష్ట్ర ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేయడం న్యాయవ్యవస్థకు సంబంధం లేకుండా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడమేనన్నారు. దీనివల్ల రాష్ట్రంలో భూ యజమానులకు అనేక కష్టాలు రావడం వల్ల గ్రామాల్లో అంత:కలహాలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు పైల విశ్వనాథం, పాపారావు తదితర రైతులు పాల్గొన్నారు.

పాచిపెంట: మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోను గౌరు నాయుడు ఆధ్వర్యంలో భూమి హక్కుల యాజమాన్య చట్టానికి సంబంధించిన కాపీలను ఆదివారం జరిగే భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. అలాగే గౌరవ వేతనం తీసుకుంటున్న అంగన్వాడీలపై ఎస్మాను ప్రయోగించడం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తగదని, రాజ్యాంగాన్ని గౌరవించి రైతాంగాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ల లాభాలు కోసం రైతులను, ప్రజలను బలి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇటువంటి అనాలోచిత విధానాలను మానుకోవాలని భవిష్యత్ పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్ పోల్రాజు, కోరాడ ఈశ్వరరావు, రైతు సంఘం నాయకులు పల్లె రామారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాచిపెంట మండల కార్యదర్శి బోను గౌరు నాయుడు గారి ఆధ్వర్యంలో జరిగింది


సీతానగరంలో జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న రైతుసంఘం నాయకులు

హెల్పర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - సాలూరురూరల్


నిరవధిక సమ్మెలో ఉంటూ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చినఊటగెడ్డ అంగన్వాడీ హెల్పర్ జన్ని తవిటమ్మను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేశారు. ఆదివారం 34వ రోజు సమ్మెలో భాగంగా మృతి చెందిన అంగన్వాడీ హెల్పర్ కుటుంబాన్ని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మావుడి సెక్టార్ నాయకులు నాగమణి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం శ్రీనివాసరావు పరామర్శించారు. అనంతరం మామిడిపల్లిలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నారాయణమ్మ, నాయకులు మీసాల కుమారి, జన్ని యశోద లబ్ధిదారులతో కలిసి ఎస్మా జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేసి సమస్యను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి సమాజంలో అన్ని వర్గాలు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మామిడిపల్లి సెక్టార్ నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.


సీతంపేటలో జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వైసిపి పాలన అంతమవ్వాలి : టిడిపి

ప్రజాశక్తి -భామిని

రాష్ట్రం లో వైసిపి అరాచక పాలన అంతమవ్వాలని, రాష్ట్రం అభివృద్ధి కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి నిమ్మక జయకృష్ణ తెలిపారు. మండలం లోని సింగిడి వాసవీ కన్యక పరమేశ్వరి కల్యాణ మండపంలో టి డి పి జనసేన ఆధ్వర్యంలో పల్లె పిలుస్తుంది రా కదలి రా కార్యక్రమంలో భాగంగా భోగి సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి తీసుకువచ్చిన జిఒ ప్రతులను భోగి మంటలో వేసి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం హయాంలో మండలంలో చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను వివరించారు. కావున టిడిపి గెలుపుకు ప్రతి కార్యకర్త కలిసికట్టుగా ముందుకు పోవాలని, ప్రస్తుతం పార్టీకి ఇవి కీలకమైన రోజులని, అన్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా టిడిపి గెలుపు కై శ్రమించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బోగాపురపు రవి నాయుడు, ప్రధాన కార్యదర్శి మెడిబోయిన జగదీశ్వరరావు, నియోజక వర్గ జనసేన సమన్వయ కర్త నిమ్మల. నిబ్రం, మండలం అధ్యక్షులు రుంకు కిరణ్, మాజీ ఎం పి పి భూపతి ఆనందరావు, మండలం ముఖ్య నాయకులు, టి డి పి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పాలకొండ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి జయకృష్ణ


హామీలను అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - సీతంపేట

ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరిక భాస్కర్రావు, జిల్లాకార్యదర్శి కుండంగి కృష్ణారావు, జిల్లా కౌన్సిలర్ పాలక కృష్ణారావు, మండల సహ అధ్యక్షులు కొండ గౌరి సింహాచలం, బిడ్డిక రామకృష్ణ, మీనక బాబురావు, ఆరిక సింహాచలం తదితర ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సీతంపేటలో భోగి మంటల్లో హామీ ప్రతులను వేసి దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తే సిపిఎస్ రద్దు చేసి ప్రతినెలా ఒకటో తేదీ నాటికి వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వీరఘట్టం: జిపిఎస్ జీవో నెంబర్ 117 ప్రతులను, పోలీసులు ఇస్తున్న నోటీసులను యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు భోగి మంటలలో వేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు అనేక రకాల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, సరెండర్ లీవులు, ఎపిజిఎల్ఐ, పిఆర్‌సి, డిఎ అలవెన్సులు వెంటనే విడుదల చేయాలని, 30 శాతంతో ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

శీతల పానీయం అనుకొని...



భామిని : మండలంలోని బొడ్డగూడకు చెందిన బిడ్డిక బినియం (13) పురుగుమందు తాగి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బత్తిలి ఎస్ఐ సిహెచ్ ప్రసాద్ తెలిపిన వివరాలు ప్రకారం బొడ్డగూడకు చెందిన బిడ్డిక వెంకటరావు శీతలపానీయం బాటిల్‌లో పురుగుమందును నిల్వచేశారు. అతని కుమారుడు బినియం అదే శీతలపానీయం అనుకొని తాగడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీన్ని గమనించిన తల్లిదండ్రులు భామిని పిహెచ్‌సికి, అక్కడ నుంచి సీతంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతు ఆదివారం మృతి చెందాడు. బినియం భామిని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇలా అయితే ఎలా?

బాగు చేస్తే భలే బాగు ● అభివృద్ధికి నోచని తోటపల్లి ఐటిడిఎ పార్క్

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని ఉల్లిభద్ర సమీపాన గల ఐటిడిఎ పార్క్ సక్రమంగా నిర్వహించకపోవడంతో అభివృద్ధి కావడంలేదు. ఏడేళ్ల నుంచి ప్రతి ఏటా సంక్రాంతి నుంచి మరిపెంట శంబర యాత్ర వరకు ప్రతిరోజు పర్యాటకులతో ఆహ్లాదకరంగా ఉండేది. ప్రస్తుతం ఈ పార్క్ పర్యాటకుల ఆకర్షణను సన్నగిలే మారిపోయింది. ఎందుకంటే ప్రారంభంలో వేసిన పెయింటింగ్ తప్ప నేటికీ రంగులకు నోచుకోని పరిస్థితి. ఇలా అయితే పర్యాటకలను ఆకర్షించడం ఎలా పలువురు చర్చించుకుంటున్నారు. పండగ సమయంలో ఐటిడిఎ పార్కు ప్రారంభం నుంచి ప్రతి ఏటా వేలాది రూపాయలు ఆదాయం పార్కు రూపంలో ఐటిడిఎకు వచ్చేది. అయితే నిర్వహణ కమిటీ ఐటిడిఎ పార్కును ఎందుకు పట్టించుకోవడంలేదోనని పలువురు చర్చించుకుంటున్నారు.



రంగులు పాలిపోయిన పార్క్ ముఖ ద్వారం


మరమ్మతులకు గురైన జారుడుబల్ల

చక్కనైన సుందర వాతావరణం...

ఉత్తరాంధ్రలోనే ఎక్కడా లేనివిధంగా జలాశయాన్ని ఆనుకుని బోటు షికారుతో ప్రత్యేక ఆకర్షణగా పార్క్ నిలిచినప్పటికీ దీని పర్యవేక్షణా లోపం వల్ల పర్యాటకుల సందడి తగ్గింది. ఇక్కడ వాతావరణం ప్రతి పర్యాటకులను ఆకర్షించుకుంటుంది. అలాగే పార్క్‌కు వచ్చే పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన జారుడుబల్ల, ఊయల తదితర ఆట పరికరాలు కాలం చెల్లి పాడైపోయాయి. అయినా వాటిని మరమ్మతులు చేయకపోవడంతో పార్కుకు వచ్చిన చిన్న పిల్లలకు ఆనందం కోల్పోతున్నారు. బోటు షికారుకు వచ్చిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ పార్కులోకి వెళ్లాల్సిందే.

ఉన్నది ఒక పార్క్...

సంక్రాతి సమయం పట్టణాల నుంచి పల్లెలకు వచ్చే ప్రజలు తమ గ్రామాలకు అందుబాటులో ఉన్న పార్కును తిలకించేందుకు వస్తారు. అయితే ఇప్పుడు ఉన్నటు వంటి పార్కు తీరు పర్యాటకులను అసంతృప్తిపర్చేలా ఉందని పలువురు ముచ్చటించుకుంటున్నారు.

ముగిసిన ధనుర్మాస ఉత్సవాలు

ప్రజాశక్తి - గరుగుబిల్లి

మండలంలోని తోటపల్లి వెంకటేశ్వర స్వామి, కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఆదివారం భోగి పండుగతో ముగిశాయి. ముందుగా ఆలయ అర్చకులు వివి అప్పాలాచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి కల్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కల్యాణ వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఇఒ.సూర్యనారాయణ అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ సత్యనారాయణ, సభ్యులు గౌరీశంకర్ పాత్రో, గంటేడ సింహాచలం నాయుడు, కుసుమూరు సాగర్ పాల్గొన్నారు.

19న సామాజిక సమతా సంకల్ప సభ

ప్రజాశక్తి- డెంకాడ

ఈ నెల 19న విజయవాడలో నిర్వహించనున్న సామాజిక సమతా సంకల్పం సభ (సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ)ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సచివాలయం నుండి 7 గురు దళిత సామాజికవర్గ నాయకులను ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. వీరికి గాను వసతి, రవాణా సౌకర్యం నిమిత్తం ప్రతి 6 గ్రామ/వార్డు సచివాలయాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి 6 సచివాలయలను ఒక యూనిట్‌గా చేసుకొని ఇద్దరు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు. 'సామాజిక న్యాయ మహా శిల్పం' ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత బైరెడ్డిపాలెం

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని దల్లిపేట గ్రామం వద్ద నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో బైరెడ్డిపాలెం గ్రామం విజేతగా నిలిచింది. దల్లిపేట గ్రామానికి చెందిన కిలము శ్రీను ఇటీవలి మృతి చెందాడు. ఆ యువకుడు జ్ఞాప కార్థం ఆయన స్నేహితులు దల్లిపేట లవ్లీ యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. టోర్నమెంట్‌లో 26 జట్లు పాల్గొనగా దల్లిపేట, బైరెడ్డిపాలెం జట్లు ఫైన ల్‌కు చేరుకున్నాయి. ఇందులో బైరెడ్డిపాలెం విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన బైరెడ్డిపాలెం జట్టుకు రూ.20 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన దల్లి పేట జట్టుకు రూ.10వేలు నగదును సచివాలయాల మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి యర్రప్పల నారాయణ చేతుల మీదుగా అందించారు.

ముగిసిన ప్రీమియర్ లీగ్

శృంగవరపుకోట: పట్టణంలోని ఆకుల డిపో వద్ద గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌పిఎల్ క్రికెట్ లీగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఫైనల్స్‌లో గెలుపొందిన విజేతలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీల్లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా గేదెల విజయ్ కుమార్, బెస్ట్ బ్యాట్సుమెన్‌గా గోపిశెట్టి సాయి కుమార్, బెస్ట్‌బౌలర్‌గా డొంకాడ ఈశ్వరరావు (రైనా) ఎంపికయ్యారు. లీగ్‌లో విజేత జట్టు యశ్వంత్-11కు రూ.50వేలు, రన్నరప్ జట్టు సింగపూర్ హార్సెస్‌కు రూ.35వేలను గొంప కృష్ణ అందించారు.